01ATP03_01ATP03.qxd 03-10-2026 PM 10:05 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 04 అక్టోబర్ 2026 పేజీలు : 04


- ఆపరేషన్ త్రిశూల్ అవగాహన సదస్సులో మంత్రి
- పెనుకొండ సబ్ డివిజన్ పరేడ్ గ్రౌండ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవిత
- హాజరైన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

### డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



పోలీస్ పెరేడ్ మైదానం ప్రారంభిస్తున్న మంత్రి సవిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

**పెనుకొండ,అక్టోబర్,03 ప్రభాతవార్త**

సమాజాన్ని వేధిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టి, జీరో డ్రగ్స్ సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సీఐ) కార్యాలయం సమీపంలో ఎస్ ఆర్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సొంత నిధులతో నూతనంగా నిర్మించిన పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆపరేషన్ త్రిశూల్ - అవేర్‌నెస్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్" బృహత్తర అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రజా భాగస్వామ్యం అవసరమని తెలిపారు. యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. స్థానికంగా పారిశ్రామికాభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, వాటిని అందుకునేలా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రత అందరి బాధ్యత అని సమాజంలో మహిళలకు పూర్తి భద్రత, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. రోడ్డు భద్రతా నిబంధనల పాటింపు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.



త్రిశూల్ పై అవగాహన దృశ్యం

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ..**

పెనుకొండ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ లైటింగ్, రైతు బజార్, ఆసుపత్రి అభివృద్ధి వంటి నిరంతర వినూత్న కార్యక్రమాలు చేపట్టడాన్ని కొనియాడారు. పిల్లల ఆటపాటలు, శారీరక వికాసానికి ఈ ప్లేగ్రౌండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇటువంటి ముఖ్యమైన ప్రాజెక్టును మంజూరు చేసిన మంత్రికి, సమర్థవంతంగా పూర్తి చేసిన జిల్లా ఎస్పీకి,పోలీస్ డిపార్ట్‌మెంట్ కి అభినందనలు తెలిపారు. జిల్లాలో ఎన్నో విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా, వాటిని పిల్లల క్రీడలు,కమ్యూనిటీ అవసరాల కోసం వినియోగించేలా పోలీస్ శాఖ సహాయంతో మరిన్ని ప్లేగ్రౌండ్‌లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

**జిల్లా ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ.....**

ఒకప్పుడు ముళ్లకంపలు, పాములు, పిచ్చి గడ్డితో ఉపయోగం లేకుండా ఉన్న ఈ స్థలాన్ని శుభ్రం చేసి పెనుకొండ సబ్ డివిజన్ పరిధిలో పరేడ్ గ్రౌండ్‌గా తీర్చిదిద్దామని ఎస్పీ తెలిపారు. ఈ మైదానం కేవలం పరేడ్ గ్రౌండ్‌గా మాత్రమే కాకుండా స్థానిక ప్రభుత్వ పాఠశాల, సరస్వతీ స్కూల్ విద్యార్థులకు, కోట వీధి నివాసితులకు,ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే ప్రజలకు బహుళ ప్రయోజనకర కమ్యూనిటీ గ్రౌండ్‌గా ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ మైదానాన్ని తమ సొంత మైదానంగా భావించి, ప్రాంగణంలో చెత్త చెదారం వేయకుండా పరిశుభ్రంగా పర్యవేక్షించాలని కోరారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో నేరాల నియంత్రణకు ‘ఆపరేషన్ త్రిశూల్’ పేరుతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీని ద్వారా డ్రగ్స్ రహిత సమాజం మహిళలపై జరిగే నేరాల అడ్డుకట్ట రోడ్డు ప్రమాదాల నివారణలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు స్పష్టం చేశారు. మహిళల, ప్రజల రక్షణ కోసం112 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ సంబంధిత సమాచారం మరియు ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్: 1972 ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ ,డి.ఎస్.పి శివప్రసాద్, పెనుకొండ సీఐ శేఖర్, గోరంట్ల సీఐ శేఖర్, ఎస్సైలు వెంకటేశులు, రాఘవయ్య, సుధాకర్ యాదవ్, రాజ్ కుల్లాయప్ప,రవికుమార్, శోభారాణి, వివిధ స్థాయిల పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు,టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణ , టిడిపి నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, ఎగువగడ్డ కృష్ణమూర్తి, కౌన్సిలర్ గీతా హనుమంతు,బిజెపి నాయకులు రామకృష్ణ, జనసేన శ్రీదేవి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది,కూటమి నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

## గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం..!



విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

- **-టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**
- **-కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని బరోసా**
- **-హాజరైన అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ**

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా అందరం సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళి, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ఉరవకొండ మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగగా ఆయనతోపాటు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా పరిశీలకులు ఏరాసు ప్రతాప్‌రెడ్డి, జోనల్ పరిశీలకులు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, నియోజకవర్గ పరిశీలకులు రాజశేఖర్ హాజరయ్యారు. తొలుత పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఇటీవలి కాలంలో మరణించి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అప్పుడే మనకు గెలుపు సొంతమవుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసి తద్వారా చేకూరుతున్న ప్రయోజనాలను వివరించాలన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు, గ్రామ గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారం లాంటి అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని తెలియజేయాలన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించడానికి జల్ జీవన్ మిషన్ ద్వారా కృషి చేయడం జరుగుతోందన్నారు. వీబీ జీరామ్ జీ పథకం ద్వారా 223 అభివృద్ధి పనులను 13 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్లు, బీటీ, మట్టి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఐదు మండలాల అధ్యక్షులు మోపిడి గోవిందు, సునీల్, తిమ్మరాజు, మురళి, నాగేంద్ర, మార్కెట్ యార్డు ఛైర్మెన్ నరిశెటి విజయభాస్కర్, ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద తదితరులు పాల్గొన్నారు.



హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

## గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి వెలుగులు - ఎమ్మెల్యే

### 288 పనులకు రూ.16.47 కోట్లతో శ్రీకారం

**రాయదుర్గం అక్టోబర్03 ప్రభాతవార్త**

పల్లె పండుగతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి వెలుగులు విరబూస్తున్నాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని జుంజురాంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన పల్లె పండుగ-3 కార్యక్రమంలో రూ.53లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో ఎన్నడూ జరగని స్థాయిలో గత రెండు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పల్లె పండుగ-1, 2, 3 కార్యక్రమాల ద్వారా రాయదుర్గం నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం, ప్రస్తుతం వీబిజి రాంజీ పథకం తదితర నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పథకం నిధులతో ఇప్పటి వరకు రూ.62.50 కోట్ల విలువైన పనులు చేపట్టామని, వీటిలో సీసీ రోడ్లు, తారు రోడ్లు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు తదితర అభివృద్ధి పనులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం పల్లె పండుగ-3లో భాగంగా రాయదుర్గం నియోజకవర్గం లో 288 పనులను రూ.16.47 కోట్లతో చేపడుతున్నామని చెప్పారు. ఈ పనులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని కాలవ తెలిపారు. ప్రజల ప్రాథమిక అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.390 కోట్లతో పనులు చేపట్టనున్నామని, ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామీణ విద్యుత్ సౌకర్యాల అభివృద్ధికి కూడా రూ.65 కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పారు.



పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే

## లిఫ్టు పనిచేయక.. ప్రయాణికుల అవస్థలు!





పనిచేయని లిఫ్టు, లిఫ్ట్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతూ నడుస్తున్న వృద్ధులు

- ప్లాట్‌ఫారం-1లో గత నెల 28 నుంచి లిఫ్టు నిలిచిపోయినట్లు బోర్డు
- రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టని వైనం
- వాటర్ ట్యాపుల వద్ద అపరిశుభ్రత.. మరోచోట పనిచేయని ట్యాప్
- ప్రయాణికుల సౌకర్యాల నిర్వహణపై రైల్వే అధికారుల పర్యవేక్షణ ఏదీ?

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

*అనంతపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాల నిర్వహణపై నిర్లక్ష్యపు ఛాయలు కనిపిస్తున్నాయి. ప్రయాణికులు వినియోగించే ప్లాట్‌ఫారం-1 లిఫ్టు సెప్టెంబర్ 28 నుంచి పనిచేయడం లేదని బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ.. అక్టోబర్ 3 నాటికీ మరమ్మతులు పూర్తికాకపోవడం గమనార్హం. దీంతో వృద్ధులు, దివ్యాంగులు, సామాన్లతో ప్రయాణించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.*

**రోజులు గడిచినా.. లిఫ్టు మాత్రం అదే పరిస్థితి:**

ప్లాట్‌ఫారం-1లోని లిఫ్టు పనిచేయడం లేదని ప్రయాణికులకు తెలియజేసేలా బోర్డు ఏర్పాటు చేశారు. అయితే లోపం ఏర్పడిన తేదీ నుంచి రోజులు గడుస్తున్నా లిఫ్టును తిరిగి అందుబాటులోకి తీసుకురావడంలో జాప్యం ఎందుకన్న ప్రశ్నలు ప్రయాణికుల నుంచి వినిపిస్తున్నాయి. లిఫ్టు వంటి ప్రయాణికుల సౌకర్యాన్ని నిరంతరం అందుబాటులో ఉంచాల్సిన అంశాలపై రైల్వే మార్గదర్శకాలు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాయి.

**వాటర్ ట్యాపుల వద్ద అపరిశుభ్రత:**

స్టేషన్‌లోని కొన్ని వాటర్ ట్యాపుల పరిసరాల్లో అపరిశుభ్రత కనిపిస్తోందని ప్రయాణికులు చెబుతున్నారు. మరోచోట ప్లాట్ ఫారం 23 మధ్యలో ట్యాప్ పనిచేయని పరిస్థితి నెలకొంది. తాగునీటి సదుపాయం అందించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం రైల్వే బాధ్యతల్లో భాగమే. ఇటీవలే రైల్వే మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా తాగునీటి ట్యాంకులు, ఫిల్టర్లు, వాటర్ కూలర్లు, పైపులైన్లు, ట్యాపులపై ప్రత్యేక శుభ్రత- నిర్వహణ చర్యలు చేపట్టాలని జోనల్ రైల్వేలకు సూచించింది. ట్యాపులు, పైపుల లీకేజీలు, నీటి పంపిణీ ప్రాంతాల



మిగతా 3లో...

## బీసీల రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటున్నది వైసీపీనే

- వైసీపీ కుట్రలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామన్న సునీత

**అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో**



ఎమ్మెల్యే పరిటాల సునీత

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే తెలుగుదేశంపార్టీ చారిత్రాత్మక నిర్ణయాన్ని అడ్డుకునేందుకు వైసీపీ నీచ రాజకీయాలుచేస్తోందనిరాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసీపీ నాయకుల బీసీ వ్యతిరేక విధానాలను, వారి ద్వంద్వ వైఖరిని ఘాటుగా విమర్శించారు. తాజా పరిణామాలపై ఆమె ఒక ప్రకటనద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేశారు. బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలనే ఏకైక ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో బీసీలకు 34 రిజర్వేషన్లు ఇస్తూ జీవో నెం.105, 1065 జారీ చేశారన్నారు. అయితే, స్థానికసంస్థల ఎన్నికలు జరగకూడదని, బీసీలకు ఈ రిజర్వేషన్ దక్కకూడదని వైసీపీ నేతలు కోర్టులకు వెళ్లి అడ్డుపడటం అత్యంత హేయమైన చర్య అని విమర్శలు చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో 34 రిజర్వేషన్లను కోర్టు కొట్టేస్తే, కనీసం సుప్రీంకోర్టుకు కూడా వెళ్లకుండా బీసీలకు ద్రోహం చేశారన్నారు. దానివల్ల స్థానిక సంస్థల్లో ఏకంగా 16,800 మంది బీసీ సోదరులు తమ పదవులను కోల్పోయారన్నారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా బీసీలకు దక్కాల్సిన సామాజిక న్యాయాన్ని, రాజకీయ ప్రాతినిధ్యాన్ని అందించి తీరుతామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## విద్యాభివృద్ధికి ఆర్‌డీటీ సేవలు మరువలేనివి

- ఆడిటి సహకారంతో బీడు పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైకిల్లు పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె



విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, చిన్నారులు, రైతుల కుటుంబాల సంక్షేమానికి ఆర్‌డీటీ సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. బీడుపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో ఆర్‌డీటీ సహకారంతో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు విద్యను కొనసాగించేందుకు ఆర్‌డీటీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదన్నారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా పాఠశాలలకు హాజరు పెరగడంతో పాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఆర్‌డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ మంజూరు ప్రక్రియలో అసెంబ్లీ లో ఈ సమస్య ను సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి బాధ్యతగా తాను భాగస్వామిగా పాలు పంచుకోవడం ,ఉమ్మడి అనంతపురం జిల్లా కు చెందిన మిగతా ప్రజా ప్రతినిధుల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్డీటీకి ఎఫ్ సీ ఆర్ ఏ వచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సాధించిన విజయాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానంలో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా అనేక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. ఆర్‌డీటీ సంస్థ అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్, మంచు ఫెర్రర్, విశాల ఫెర్రర్‌తో పాటు ఆర్‌డీటీ ఉద్యోగులు, సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ రాయలసీమ ప్రగతిలో ఆర్‌డీటీ సంస్థ పాత్ర ఎంతో కీలకమన్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతాల్లో విద్య, వైద్యం, నీటి సంరక్షణ, వ్యవసాయం, ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో ఆర్‌డీటీ అందిస్తున్న సేవలు వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు,స్కూల్ కమిటీ చైర్మన్ తిరుమలేశు, వైస్ చైర్మన్ లావణ్య భాయి, ఎంఈఓ అబ్దుల్ మాలిక్, ఉపాధ్యాయులు, ఆర్‌డీటీ ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాబోవు మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలపై ముందస్తు చర్యలు సకాలంలో పూర్తి చేయాలి

**అనంతపురము జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

**అనంతపురము కలెక్టరేట్ అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రాబోవు మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు సకాలంలో పూర్తి చేయాలనీ అనంతపురము జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు మున్సిపల్, పంచాయతీ, జిల్లా పరిషత్ అధికారులతో రానున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రానున్న స్థానిక ఎన్నికలకు అన్ని విధాల ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు ఇస్తున్న నిబంధనల మేరకు సంసిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంబంధిత పనులు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని, ఏ అంశం ఏ సమయంలోపు పూర్తి చేయాలి, నిబంధనల మేరకు ఆ ప్రక్రియ పూర్తి చేశారా అని రోజువారీగా సమీక్షించుకుని చర్యలు చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు, అనంతపురము మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ మల్లికార్జున, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పైలట్ స్మిత్ మచ్చార్ త్వరగా కోలుకోవాలి

- బీజేవైఎం ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న బిజెవైఎం నాయకులు

**లేపాక్షి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

178 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన విమాన పైలట్ స్మిత్ మచ్చార్ త్వరగా కోలుకోవాలని కోరుతూ శ్రీసత్యసాయి జిల్లా యువమోర్చా ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోటి కోపైలట్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచినా, స్మిత్ మచ్చార్ ప్రాణాలకు తెగించి విమానాన్ని సురక్షితంగా నిలిపారని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బిల్లు కుళ్లాయప్పయాదవ్ కొనియాడారు. ఆయన వీరోచిత పోరాటం దేశానికే గర్వకారణమని, ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఆయనను అభినందించారని గుర్తుచేశారు. మచ్చార్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, బీజేవైఎం నాయకులు కాచర్ల హరీష్, అర్వేటి నరేష్, బి.జయకృష్ణ, ఈశ్వర్, శివకుమార్, రాజు, అమర్, సజ్జి, ప్రవీణ్, అశోక్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య అలవాట్లకు...
## అంగన్‌వాడి నుంచే పునాది

- మందలపల్లిలో ఘనంగా అంగన్‌వాడి ఉత్సవం - పోషణ మాసోత్సవం
- సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్‌రెడ్డి. సుబ్బారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు



అంగన్‌వాడి కార్యకర్తలను సన్మానించిన దృశ్యం

**గోరంట్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, చిన్నారులు-గర్భిణులు-బాలింతల ఆరోగ్యం, సమతుల్య ఆహారం, పోషకాహార ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో అంగన్‌వాడి ఉత్సవం, పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోరంట్ల మండలం సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, గోరంట్ల మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, మందలపల్లి సీనియర్ నాయకులు జయరాంరెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బీజేపీ జిల్లా మీడియా ఇన్‌చార్జ్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య అవగాహన, ఎదుగుదల పర్యవేక్షణ వంటి అనేక సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నారుల ఎదుగుదలకు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు కలిగిన సమతుల్య ఆహారం ఎంతో అవసరమని వివరించారు. ఇంట్లో అందుబాటులో ఉండే పప్పులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు తదితరాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. పోషకాహారంపై ప్రతి కుటుంబం అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు జయరాంరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలికి మంచి ఆహారపు అలవాట్లు ఎంతో ముఖ్యమని, పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ పూర్వకాలంలో మన పెద్దలు వినియోగించిన సాంప్రదాయ, ప్రాచీన వంటకాల్లో అనేక పోషక విలువలు ఉన్నాయని, స్థానికంగా లభించే పదార్థాలతో తయారు చేసే సాంప్రదాయ వంటకాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, మహిళలకు నిరంతరం సేవలందిస్తున్న సిబ్బంది సేవలను గుర్తిస్తూ ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. అంగన్‌వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, చంద్రకళ, పద్మలత, సుజాత, సౌమ్య, పద్మాబాయి, సహాయకురాలు శ్రావణిలను పంచాయతీ నాయకులు ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తలు గ్రామస్థాయిలో మహిళలు, చిన్నారులతో నిరంతరం అనుసంధానమై పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మీడియా ఇన్‌చార్జ శ్రీనివాసులు, కూటమి నాయకులు చలపతి, ప్రభాకర, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రియాంక, గ్రామ ప్రజలు, మహిళలు, అంగన్‌వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఓటుకు నోటు సంస్కృతి సరికాదు..!!

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్



**గుంతకల్లు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ఎన్నికల్లో ఓటుకు నోటు సంస్కృతి సరికాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బీటి పక్కీరప్ప భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను ఓటుకు నోటును అలవాటు చేసింది రాజకీయ నాయకులేనన్నారు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం వల్ల ఎక్కడా సరైన అభివృద్ధి జరగడం లేదన్నారు. నాయకులు కూడా ఇష్టారాజ్యంగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు ఆశా, అంగన్వాడీ, సెక్యూరిటీ గార్డ్స్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కూడా లంచాలు తీసుకొని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. బదిలీలు, పదోన్నతుల కోసం ఉద్యోగులు లక్షలు చెల్లించి, అనంతరం అవినీతికి పాల్పడుతూ రెట్టింపు డబ్బులు సంపాదించుకుంటున్నారన్నారు. తమిళనాడు రాష్ట్రం తరహాలో ఇక్కడ కూడా ఏ ఉద్యోగి లంచాలు తీసుకోవాలంటే భయపడేలా కఠినమైన చట్టాలు తీసుకురావాలన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు కబ్జాలు, సెటిల్మెంట్లు చేస్తూ కోట్లు దండుకుంటున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్లు, మేయర్ అభ్యర్థులుగా పోటీ చేయాలంటే ఇన్ని కోట్లు ఖర్చు పెట్టాలని బాహాటంగా చెప్పడం సిగ్గుచేటన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 8న మేధావులు, విజ్ఞానవంతులు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ విషయంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోవిందు, మహేష్, పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, నాయకులు ఈశ్వరయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మాసోత్సవం



సీమంతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మైనగానిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవంలో భాగంగా గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీఓ రహమతీయ, సూపర్‌వైజర్ కమలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త నాగరత్నమ్మ ఆధ్వర్యంలో జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కల్లురొప్పం, మైనగానిపల్లి, ఎన్ఆర్ రొప్పం గ్రామాలకు చెందిన గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వరప్రసాద్ గర్భిణులకు చీరలను అందజేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలోని 50 మంది చిన్నారులకు బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు భోజనాలు తయారు చేసి అందరికీ వడ్డించారు. తదనంతరం కార్యక్రమానికి హాజరైన పెద్దలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లేడీ కానిస్టేబుల్ పుష్పలత, నరసింహమూర్తి, విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ నారాయణప్ప, చంద్రప్ప, లక్ష్మీకాంతప్ప, వైకే కృష్ణప్ప, నాగేంద్రప్ప, రాళ్లపల్లి పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పీజిఆర్ఎస్ పై సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దారు

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శనివారం తహసిల్దార్ సుమతి అధ్యక్షతన నెలరోజుల పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీల పై సమీక్ష సమావేశం నిర్వహించారు నెలరోజుల పేజీఆర్ఎస్ 23 అర్జీలు వచ్చినట్టు అందులో భూమికి సంబంధించిన 18 ఇతర అర్జీలు 5 వచ్చినట్టు తాసిల్దార్ తెలిపారు ఆరు అర్జీలను పరిష్కరించినట్టు 17 పెండింగ్ లో ఉన్నట్టు తెలిపారు మండల వ్యాప్తంగా పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పర్సంటేజ్ 26.08 శాతంగా ఉన్నట్టు తెలిపారు.

## విద్యుత్‌ఘాతంతో వ్యక్తి మృతి

**గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మరణించిన వ్యక్తి

గుత్తి పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్న బోయ రమేష్‌కు చెందిన సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీలో శనివారం నాగభూషణం (48) అనే వ్యక్తి విద్యుత్ ఘాతం కారణంగా మృతి చెందాడు. మండలంలోని ఉబిచెర్ల గ్రామానికి చెందిన ఇతడు గత కొంతకాలంగా సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతం కారణంతో మరణించా డు. మృతుడికి భార్యతో పాటుగా ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటన పట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి : పార్టీ అబ్జర్వర్



సమీక్షలో మాట్లాడుతున్న పార్టీ అబ్జర్వర్ సుధాకర్

**రొళ్ల అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రానున్న స్థానిక ఎన్నికలకు టిడిపి పార్టీ మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుంచి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మడకశిర టిడిపి అబ్జర్వర్ సుధాకర్ పిలుపునిచ్చారు. శనివారం రొళ్ల మండలం రత్నగిరి, గుడ్డగురికి పార్టీ నాయకులు కార్యకర్తలతో స్థానిక సింగల్ విండో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ పార్టీ పై పలు సూచనలు చేశారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు టిడిపి సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేసి, కార్యకర్తల సమన్వయంతో పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలన్నారు. క్లస్టర్, బూత్ ఇన్చార్జులు గ్రామ స్థాయిలో నిత్యం ప్రజలతో మమేకం కావాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను పార్టీ పెద్దలు లేదా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటేలా నేతలు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అధిక సంఖ్యలో పంచాయతీలను కైవసం చేసుకునేలా ఇప్పటి నుంచే నేతలు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్.గురుమూర్తి, కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, ఏపీఐసీ డైరెక్టర్ రామకృష్ణ , మాజీ ఎంపీపీ కృష్ణప్ప, బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజ్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, తదితర మండలాలకు చెందిన పార్టీ నేతలు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్లాటినం జూబ్లీని జయప్రదం చేయాలి

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా (BSI) ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అక్టోబర్ 19న విజయవాడలో నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వేడుకలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఆక్సిలరీ సెక్రటరీ రెవ. జాన్ విక్రమ్ పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గంలోని సీ అండ్ ఐ జీఎం చర్చిలో నిర్వహించిన సమావేశానికి కళ్యాణదుర్గం బైబిల్ సొసైటీ బ్రాంచ్ అధ్యక్షుడు చల్లా కిషోర్ చౌదరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రెవ. జాన్ విక్రమ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెవ. బెన్ హర్ బాబు పాల్గొని పాస్టర్లు, సంఘ పెద్దలను ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆహ్వానించారు. దేశవ్యాప్తంగా BSI నిర్వహిస్తున్న పరిచర్య, సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అక్టోబర్ 19న విజయవాడలో జరిగే ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మిజోరం ముఖ్యమంత్రి లాల్ దుహోమా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో చర్చ్ కమిటీ అధ్యక్షుడు చల్లా రాజశేఖర్ చౌదరి, బిషప్ జాన్సన్ బాబు, పాస్టర్లు ఐసయ్య, డి.ఎన్. పాల్, జేమ్స్ నాయక్, బసవరాజు, స్టువర్ట్, ప్రసాద్ రావు, జాన్ విక్టర్, జాన్ బాబు, జోసెఫ్, పెనుయేలు మోసెస్ తదితరులతో పాటు క్రైస్తవ నాయకులు రోజ్లీ రాజేష్, స్వరూప్, జోసెఫ్ కిషోర్, అర్థర్ బాబు, సునీల్, ఆశీర్వాదం, సెలిన్ చౌదరి, లావణ్య, జెనిత్, శ్రీధర్, ఆర్టీసీ చంద్రశేఖర్, అడ్వకేట్ పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఐటి సిల్వర్ జూబ్లీ వేడుకలు

ఎన్టీఆర్ ను ఆదరించిన హిందూపురం అంటే గౌరవం : ఎస్.కె.యు. వైస్ ఛాన్సిలర్



సావనీర్ ఆవిష్కరిస్తున్న అతిథులు



చైర్మన్ చంద్రమోహన్ దంపతుల ఘన సత్కారం

**హిందూపురం అక్టోబర్ 3 ప్రభాతవార్త**

చలనచిత్ర, రాజకీయ రంగాల్లో తెలుగుజాతి కీర్తి పతాకాన్ని, తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావును హిందూపురం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రి చేసిన ఈ ప్రాంత ప్రజలు అంటే తనకు ఎంతో గౌరవం అని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ పేర్కొన్నారు. హిందూపురం లోని బి ఐ టి ఇంజనీరింగ్ కళాశాల 25 ఏళ్ల పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు వ్యవస్థాపక చైర్మన్ పరిటాల చంద్రమోహన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్స లర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తో పాటు నేడు ఆయన కుమారుని కూడా హిందూపురం ప్రజలు ఆదరిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రంలో వెనుకబడిన ఈ ప్రాంతంలో 25 ఏళ్ల కిందటే ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి ఇంజనీరింగ్ విద్యను అందించిన గొప్ప వ్యక్తి చంద్రమోహన్ అని ప్రత్యేకంగా ప్రశంసించారు. లాభాపేక్షకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఎంతో వ్యయ ప్రయాసల ఓర్చి విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇక్కడికి వచ్చిన పూర్వ విద్యార్థులను చూసి అపూర్వ విద్యార్థులని అభివర్ణించారు. విద్యార్థులను ఉద్దేశించి చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యనభ్యసించే కీలకమైన సమయం జీవితాలను నిర్దేశిస్తుందని.. అందుకే చక్కగా చదివి కుటుంబాలను సమాజాన్ని దేశాన్ని ఉద్ధరించాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిధులు ప్రసంగాలు అధ్యంతం విశేషంగా కట్టుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానం చేశారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు హైలెట్ నిలిచాయి. గతంలో ఇక్కడ ఇంజనీరింగ్ చదివి దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు వందలాదిమంది సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరవడం విశేషం అని చెప్పవచ్చు. కార్యక్రమంలో ఆచార్య అజిత్ కుమార్, ప్రిన్సిపల్ రమేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## సచివాలయం 2లో గ్రామ సభకు రైతులు హాజరుకండి

: కార్యదర్శి పవన్

**కనేకల్లు అక్టోబర్ 3 ప్రభాతవార్త**



కార్యదర్శి పవన్

భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగం గా 7వ విడతగా అక్టోబర్ 15 నుండి కణేకల్ రెవెన్యూ గ్రామంలో భూముల రీసర్వే చేయడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి తహశీల్దార్ ఆధ్వర్యంలో 6వ తేదీ మంగళవా రం కణేకల్ 2 వ సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి పవన్ తెలిపారు. కావున కణేకల్ గ్రామ పొలానికి సంబ ధించిన రైతులు ఈ యొక్క గ్రామసభకు హాజరు కావాలని తెలిపారు. ఈ యొక్క రీసర్వే కార్యక్రమంలో భాగంగా రైతుల వివరాలు వెబ్ ల్యాండ్ నందు నమోదు చేయవలసి ఉన్నందున కణేకల్ గ్రామ పొలంలో పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతులు వారి యొక్క పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, బ్యాంకు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ఒకటి, రైతు యొక్క ఫోన్ నెంబరు ఈ వివరములను తీసుకొని పంచాయతీ కార్యాలయం దగ్గర గల గ్రామ చావిడి నందు, కణేకల్ 2 వ సచివాలయం నందు రెవెన్యూ సిబ్బంది గ్రామ రెవెన్యూ సహాయకులు అందుబాటులో ఉండగలరు. కావున పై తెలిపిన వివరములను ఇవ్వవలసినదిగా కనేకల్ టౌన్ కార్యదర్శి పవన్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ముందస్తు ప్రణాళికతో పంటల సాగు ఎంచుకోవాలి




పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



ట్రాక్టర్ తో విత్తనం విత్తుతున్న రైతులు

**డి.హిరెహాళ్ అక్టోబరు 3 ప్రభాతవార్త**

అన్నదాతలు ముందస్తు ప్రణాళికతో పంటల సాగును ఎంచుకోవాలని అనంతపురం ప్రకృతి వ్యవసాయ సాధికార సంస్థ డివిజనల్ ఇంచార్జ్ భీమన్న సూచించారు. శనివారం డి.హిరెహాళ్ మండలం హెచ్. సిద్దాపురం గ్రామంలో చీఫ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ అధికారి లక్ష్మినాయక్ ఆదేశాల మేరకు పెల్లెటైజెడ్ (విత్తన గుళికలు) పీఎండిఎస్ విత్తనాలు విత్తుతున్న రైతులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆ సమస్థ డివిజన్ ఇంచార్జి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు అలస్యం అవడం లేదా తక్కువ వర్షపాతం నమోదు కావడం లాంటి పరిస్థితులను అన్నదాతలు దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలు ఎంపిక చేసుకోవాలని తక్కువ నీటి అవసరం ఉన్న పంటలకు అధిక ప్రాధాన్యంత ఇవ్వాలని ఆయన రైతులకు తెలిపారు. నేలలో తేమను సంరక్షించడం, పంటల వైవిధ్యాన్ని పాటించడంతో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవచ్చని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం 30 ఎకరాలలో కంది పంటలో కంఫోర్ట్ బ్లాక్ రైతు తిమ్మారెడ్డి, గోవిందరెడ్డి, వేమారెడ్డి, రవి ప్రకాష్ శెట్టి, అనుబంధ పంటలు, జీవవైవిద్య పంటలు సాగు చేయాలని రైతులకు ఆయన సూచించడం జరిగింది. 30 ఎకరాలు కంఫర్ట్ బ్లాక్ లూ, సజ్జ, అనుములు, బెండ, జొన్న, మొక్కజొన్న, పెసర, అలసంద, గోంగూర, గోరుచిక్కుడు, ఆవాలు, ఆముదం పంటలు రైతులతో సాగు చేసించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటి భీమన్న, ఎల్ టు లు ఇనాయతుల్లా, మల్లికార్జున, ఐఆర్పీలు గంగోత్రి, ప్రేమావతి, టిసిఆర్పీలు పవిత్ర, శిల్ప, జీవన్ కుమార్, ఎంఎన్ఎల్ ఎఫ్ లు వన్నూరుస్వామి, రమేష్, ఎల్ ఎఫ్ లు నాగమ్మ, గౌరమ్మ, రూప, రైతులు పాల్గొన్నారు.

## 80శాతం రాయితీతో రైతులకు పప్పుశెనగ పంపిణీ చేయాలి

- ఏడీఏ కార్యాలయం ముందు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం ఆందోళన



ఏడీఏ కార్యాలయం ముందు బైటాయించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఏవో బి.రామకృష్ణుడుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రబీ పంట కాలంలో సాగు చేసుకోవడానికిగాను రైతులకు ప్రభుత్వం 80శాతం రాయితీతో పప్పుశెనగ విత్తనాలను పంపిణీ చేయాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం డిమాండ్ చేసింది. ఉరవకొండ పట్టణంలోని వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల కార్యాలయం ముందు బైటాయించి శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మేకల సిద్దప్ప, మాజీ సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్, సీనియర్ నాయకులు ఎం.బసవరాజు తదితరులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచనల మేరకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన క్రమంలో ఖరీఫ్ పంట కాలంలో పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి సైతం గణనీయంగా తగ్గిపోయి రైతులు కష్టనష్టాల పాలయ్యారన్నారు. ప్రస్తుతం రబీ పంట కాలం ప్రారంభంలో ఒకటి రెండు వర్షాలు కురవడంతో రైతుల్లో ఆశలు చిగురించి పప్పుశెనగ సాగుకు సిద్ధమయ్యారన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, కూలీల ఖర్చులు పెరగడంతో రైతులపై ఆర్థిక భారం పడుతోందన్నారు. రైతుల కష్టనష్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 80శాతం రాయితీతో పప్పుశెనగ విత్తనాలను పంపిణీ చేయాలని కోరారు. 10 రోజుల క్రితం పప్పుశెనగ క్వింటాల్ ధర బహిరంగ మార్కెట్‌లో 6,000 రూపాయలు వరకు ఉండగా ప్రభుత్వం 9,000 రూపాయలకు నిర్ణయించి 35శాతం రాయితీ పేరుతో 5,500 నుంచి 6,000 రూపాయలకు రైతులకు అందించడంవల్ల రైతులకు పెద్దగా ఏమీ ప్రయోజనం ఉండదన్నారు. మార్కెట్‌లో పప్పుశెనగ ధరను, రైతుల కష్టాలను పరిగణిలోకి తీసుకొని రాయితీను పెంచాలని డిమాండ్ చేశారు. ఆందోళన అనంతరం మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుద్దల వెంకటేశ్వర్లు యాదవ్, ధనుంజయ, వేమన్న, కోలేగుండ్ల శేఖర్, చిన్న భీమా, కురుబ రమేష్, అమర్నాథ్, సురేష్, ఆశ్వర్థ, రామకృష్ణ, హేమచంద్ర, ప్రసాద్, రామాంజినేయులు, లాలెప్ప, ఓబుళపతి, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్నికి ఆహుతైన అరటి తోట..!

- ప్రమాదవశాత్తు 2.5 ఎకరాల్లో కాలిపోయిన చెట్లు, డ్రిప్ పరికరాలు
- ప్రమాదంలో 2 లక్షలకు పైగా ఆస్తినష్టం జరిగిందంటున్న రైతులు





అగ్నిప్రమాదంలో కాలిపోయిన అరటి తోట దృశ్యాలు



బాధిత రైతు నుంచి వివరాలు తెలుసుకొంటున్న దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పంచాయతీలోని మైలారంపల్లి గ్రామంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో 2.5 ఎకరాల్లోని అరటి తోట దగ్ధం అయింది. గ్రామానికి చెందిన రైతు నారాయణస్వామి అరటి పంటను సాగు చేస్తుండగా ఉన్న ఫలంగా మంటలు చెలరేగడంతో కోత దశలో ఉన్న పంట మొత్తానికి వ్యాపించాయి. దీంతో బాధిత రైతు ఉరవకొండ అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగా వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మంటలు చుట్టుప్రక్కల పొలాలకు వ్యాపించకుండా అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాదంలో అరటి తోటలోని చెట్లకుగల అరటి గెలలు మొత్తం కాలిపోవడంతోపాటు డ్రిప్ పరికరాలు సైతం కాలి బూడిదవ్వగా 2 లక్షల రూపాయలకు పైగా ఆస్తినష్టం సంభవించింది. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు నారాయణస్వామి కోరుతున్నారు.

## శనేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**హిందూపురం టౌన్ అక్టోబర్ 03 ప్రభాతవార్త**



శనేశ్వర స్వామి

హిందూపురం పట్టణంలోని డి,బి కాలనీలో వెలసిన శ్రీ శనేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి మొదట వివిధ అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు మాతా భవాని శ్రీ జేష్టా దేవి సమేత శనీశ్వర స్వామికి ఆలయ ధర్మకర్త రవికుమార్ ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి ఎంతో ఇష్టమైన తైలాభిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## చెరువులో పడి మహిళా మృతి

**హిందూపురం టౌన్ అక్టోబర్ 03 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పొట్నూరు చెరువులో రమాదేవి 60 అనే మహిళ శనివారం జారిపడి మృతి చెందింది. ఒకటవ పట్టణ సీఐ ప్రసాద్ బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, హిందూపురం పట్టణం అజీజియా పాఠశాల సమీపంలో నివాసముంటున్న రమాదేవి మతిస్థిమితం లేకుండా తిరుగుతుండేదని బట్టలు ఉతకడానికి చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు సీఐ ప్రసాద్ బాబు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు.

## వన్య ప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత

### - ఫారెస్ట్ ఆఫీసర్ రామ్మోహన్



ర్యాలీ చేస్తున్న అటవీ శాఖ అధికారులు

**శింగనమల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

వన్య ప్రాణులను సంరక్షించడం కేవలం ప్రభుత్వాల బాధ్యతే కాకుండా ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని శింగనమల ఫారెస్ట్ అధికారి రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం జాతీయ వన్య ప్రాణి వారోత్సవాల సందర్భంగా ఫారెస్ట్ అధికారులు గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 నుండి 8వ తేది వరకు జాతీయ వన్య ప్రాణి వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో ముఖ్య ఉద్దేశ్యం, అడవులు, వన్య ప్రాణుల సంరక్షణ, ప్రాముఖ్యతపై ప్రజల్లో ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, పర్యవరణ సమతుల్యతను కాపాడటంలో మూగ జీవాల పాత్ర ఎంతో కీలకమో తెలియజేయాలన్నారు.

## చిన్న జలాలపురం ప్రభుత్వ పాఠశాలకు తాగునీరు, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయండి



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**శింగనమల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నజలాలపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించడంతోపాటు పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని స్కూల్ కమిటీ చైర్మన్ ఎం.ఎరిస్వామి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి వినతిపత్రం సమర్పించారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేసి నిధులను చేపడుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మహిళ జనరల్ కోటాలో మేయర్‌గా అవకాశం కల్పించండి

### - జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరడ్డెని కలిసిన శ్రీదేవి



వైసిపి జిల్లా అధ్యక్షులు అనంతకు బయోడేటాను అందిస్తున్న శ్రీదేవి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

నగర మేయర్ అభ్యర్థిగా జనరల్ మహిళకు కేటాయిస్తే తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి కోరారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని శనివారం ఆయన కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతం కోసం పటిష్టత కోసం తాము చేసిన సేవలను గుర్తించి మేయర్‌గా అవకాశం కల్పించాలని ఆమె కోరారు. అంతేకాకుండా పార్టీ ఆవిర్భావం నుండి ప్రతిపక్షంలో సైతం మహిళల సమస్యలపై పోరాడానని, పార్టీ అందించిన కార్యక్రమాలను నిబద్దతతో అంకిత భావంతో పని చేశానన్నారు. పార్టీ కోసం సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత కల్పించాలని ఆమె కోరారు. పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు రాజకీయంగా అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

## మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

### - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంతను కోరిన నాగార్జున రెడ్డి



వైసిపి జిల్లా అధ్యక్షులు అనంతకు బయోడేటా అందిస్తున్న నాగార్జున రెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

అనంతపురం మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి కోరారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని తన కార్యాలయంలో శనివారం నాగార్జున రెడ్డి కలిసి తన బయోడేటాను అందజేశారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ పటిష్టత కోసం పని చేయడమే కాకుండా పార్టీ నిర్వహించే కార్యక్రమాల విజయవంతం కోసం పని చేశానన్నారు. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి తనకు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఆయన వెంట వైసిపి అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, సాకే చంద్రశేఖర్, సైఫుల్లా బేగ్, మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున, శేఖర్‌బాబు, నాయకులు రామాంజి, వెంకటరెడ్డి, నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సచ్చిదానంద స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**రాప్తాడు అక్టోబర్ 3 ప్రభాతవార్త**



స్వామివారి ఆశీస్సులు తీసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు మండల పరిధిలోని బొమ్మేపర్తి గ్రామంలో ఉన్న గణపతి సచ్చిదానంద స్వామి వారిని శనివారం రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. బొమ్మేపర్తి గ్రామంలోని దత్త మందిరంలో ఉన్న జయలక్ష్మి మాతను సందర్శించారు అలాగే సచ్చిదానంద స్వామి వారిని కలిసి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

## ఓపన్ యూని వర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు అక్టోబర్ 13 వరకు గడువు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

అంబేద్కర్ ఓపన్ యూనివర్సిటి మహిళా అభ్యసన సహాయ కేంద్రము (నగరపాలక సంస్థ కార్యాలయం ప్రక్కన) బిఎ, బికాం, బిఎస్సీ, మిత్ర కోర్సులనందు ప్రవేశం పొంద గల విద్యార్థులకు అక్టోబరు 13 చివరితేదిగా నిర్ణయించారని, మహిళా అభ్యసన సహాయ కేంద్రం కోఆర్డినేటర్ డిఎస్సీ బి.వెంకట రమణా నాయుడు ఒక ముఖ్యప్రకటన ద్వారా తెలియజేశారు. ఇంటర్, ఓపన్ ఇంటర్, నర్సింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా మరియు 10+2 తత్సమాన మైదు పార్సు పాసైన వారందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకగలరని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు బిఆర్ అంబేద్కర్ ఓపన్ యూనివర్సిటి చక్కటి వారధి లాంటదని కొనియాడారు. ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించగలరు.

## ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లకు అభినందనలు




ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లను అభినందిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ప్రభుత్వ కళాశాల (స్వయం), అనంతపురము, ఎన్ఎస్ఎస్ విభాగం వారిచే వందేభారత్ శిబిరానికి ఎంపికైన వాలంటీర్లకు అభినందనలు. పుదుచ్చేరిలో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వందేభారత్ శిబిరానికి కళాశాల తరపున నలుగురు వాలంటీర్లు చందన, మహేశ్వరి, వికాస్, కల్యాణ్ ఎంపిక కావడం విశేషం. వారం రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో వికసిత భారత్ నిర్వహణ కార్యక్రమాలు దృష్టిలో ఉంచుకుని యువతకు తగు శిక్షణ ఇవ్వడం దీని యొక్క ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు డా.పద్మశ్రీ, ఉప ప్రధానాచార్యులు శ్రీరాములు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ నాగభూషణ, డాక్టర్ బృంద, డాక్టర్ సుగప్ప, డాక్టర్ గోపాల్, శ్రీనివాసులు, డాక్టర్ చాముండేశ్వరి వాలంటీర్లకు శుభాభినందనలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతోనే పల్లెపండుగ

### - టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

### - కాళాపురంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, అక్టోబర్ 03 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతోనే ప్రభుత్వం పల్లెపండుగ 3.0కు శ్రీకారం చుట్టిందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. మండల పరిదిలోని కాళాపురంలో పల్లెపండుగ కార్యక్రమంలో బాగంగా శనివారం విబిజిరాంజీ నిధులు రూ.10 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణాలకు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రతి ఊరికి.. సంక్షేమం ప్రతి ఇంటికి అనే నినాదంతో ముందుకెళ్తున్న ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధి, స్వయం సమృద్ధి మౌళిక వసతుల కల్పనే లక్ష్యం అన్నారు. అనంతరం రైతులు ప్రజలతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్న గుమ్మనూరు ఈశ్వర్ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. అంతకుముందు గుమ్మనూరు ఈశ్వర్‌కు ఘనస్వాగతం పలికిన కూటమి పార్టీల శ్రేణులు ఆయనను సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సురేష్‌రెడ్డి, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకలసంజీవకుమార్,రామాజంనేయులునాయక్, పి.కొండాపురం శ్రీనివాసులు, రాజు, రంగస్వామి, జగన్‌గౌడ్, లక్ష్మినారాయణ, పెరుషోత్తం, పల్లె శ్రీనివాసులు, వడ్డే ఆనంద్, వెంకటేష్, నారాయణస్వామి పాల్గొన్నారు.



గుమ్మనూరు ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న కూటమి పార్టీల శ్రేణులు.

## కరువు మండలాల ప్రకటనతో కరువు పరిష్కారం కాదు

### - రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించి కరువు మాన్యువల్ ప్రకారం చర్యలు చేపట్టాలి

### - రాయదుర్గం, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం నేతలు

**అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో**

నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. నాగేంద్ర కుమార్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి జిల్లాలు కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. కరువు మండలాలను ప్రకటించడం వల్ల మాత్రమే రైతుల సమస్యలు పరిష్కారం కావని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పేర్కొంది. కరువు మాన్యువల్ ప్రకారం రైతులకు తక్షణమే సహాయక చర్యలు అందించాలని వారు డిమాండ్ చేశారు. 2026లో అనంతపురం జిల్లాలో 53 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. టూ, ఆయా కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ కుటుంబాల పిల్లల విద్య, వైద్యం బాధ్యతలను ప్రభుత్వం తీసుకోవాలని కోరింది. కరువు పరిస్థితుల నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పశుగ్రాసం, తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పశువులకు ఉచితంగా దాణా, మందులు అందించాలని కోరింది. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, వలసలను అరికట్టేందుకు ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచి రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కేంద్ర బృందాన్ని అనంతపురం జిల్లాకు పంపించి కరువు పరిస్థితులను పరిశీలించాలని, అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరింది. కరువు మండలాలను ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకోకుండా కరువు మాన్యువల్‌లో ఉన్న అన్ని సహాయక చర్యలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తు ప్రక్రియ 6,వ తేదీ వరకు గడువు పొడిగింపు

### జిల్లా,ఎక్సైజ్ సూపరిండెంట్ రామ్మోహన్ రెడ్డి

**అనంతపురం టౌన్, అక్టోబర్, 3 ప్రభాత వార్త**



అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న 53 మద్యం షాపుల నిర్వహణ కొరకు దరఖాస్తులు చేసుకునే ఔత్సాహికుల కోసం అక్టోబర్ 6వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు అనంతపురం జిల్లా ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ సూపరిండెంట్ రామ్మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇందులో ఓపెన్ కేటగిరికి 50 మద్యం షాపులు, గీత కార్మికుల రిజర్వేషన్ కింద 3,మద్యం షాపులకోసం ఆన్ లైన్ ,టెండర్ నమోదు ప్రక్రియకు 6,వ తేదీ మంగళవారం వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని,ఆయన తెలిపారు. అలాగే వచ్చిన అప్లికేషన్లను ఏడవ తేదీ బుధవారం వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. అనంతరం 8వ తేదీన శనివారంజిల్లా కలెక్టర్ ఆనంద్ సమక్షంలో జడ్పీ ప్రాంగణంలోని డి పి ఆర్ సి, సమావేశ భవనములో లాటరీ పద్ధతి ప్రకారం మద్యం షాపులను లాటరీలో ఎన్నికైన వారికి కేటాయించడం జరుగుతుందన్నారు. కావున ఔత్సాహికులు పొడిగించిన గడువు మేరకు తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరిండెంట్ రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు.

## పాఠశాలకు డీఈఓ ముందు... హెచ్ఎం ఆలస్యం

### హెచ్ఎం ఆలస్యంగా రావడానికి తన తనిఖీల్లో గుర్తించిన డీఈఓ

### పాఠశాలలోని అపరిశుభ్రతపై ఆగ్రహం

### హెచ్ఎం కు మెమో జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసిన డీఈఓ



పాఠశాల సిబ్బందితో సమావేశమైన డీఈఓ

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎన్.అయూబ్ హుస్సేన్ మొదటినుండి పాఠశాలలను ప్రేయర్ సమయానికి ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఆత్మకూరు మండలం సనప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉదయం 8:50 గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయితే ప్రేయర్ ప్రారంభం అయిన తర్వాత 9 గంటల పైన హెచ్ఎం ఆర్. సుధ ఆలస్యంగా పాఠశాలకు రావడానికి జిల్లా విద్యాశాఖ అధికారి స్వయంగా గుర్తించారు. ప్రేయర్ ముగిసిన తర్వాత హెచ్ఎం ఛాంబర్ లోకి వెళ్లి హెచ్ఎం కుర్చీలో డీఈఓ కూర్చున్నారు. ఆ కుర్చీకి ఎక్కువ దుమ్ముదూలి ఉండడంతో వెంటనే లేసి పక్కకు వెళ్లిపోయారు. హెచ్ఎం ఛాంబర్ లో మొత్తం దుమ్ము, ధూళి తో అపరిశుభ్రంగా ఉండడం తో అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మిషన్ మార్చ్ నిర్వహించినట్లు రికార్డు, టైం టేబుల్, రికార్డ్స్ చూపించాలని అడగక... రికార్డు తో పాటు టైం టేబుల్ వేయలేదని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా దాతలు ఇచ్చిన పెద్ద పాఠశాలలో మొత్తం అపరిశుభ్రంగా ఉండటం తో హెచ్ఎం నిర్లక్ష్యంపై మరొకసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతిరోజు ఎన్ని గంటలకు పాఠశాలకు వస్తుందని ఏపీఓను యాప్ లో చూడమని అడగగా... ప్రతిరోజు 9 గంటల పైనే వస్తుందని ఏపీవో డీఈఓ కు చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఆ హెచ్ ఎం ఆ పాఠశాలకు వచ్చినప్పటినుండి పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించడం లేదని, దీనిపైన ఫిర్యాదులు వినడంతో మండల విద్యాశాఖ అధికారి విచారణ చేసే నివేదికను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించారు. ఈహెచ్ఎం గతంలో గార్లదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్నప్పుడు అప్పటి డీఈఓ ప్రస్తుత ఆర్జెడి కె. శ్యాముల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు పలు కారణాల వలన సస్పెండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా హెచ్ఎంఓ ప్రతిరోజు ఒక పిరియడ్ క్లాస్ చెప్పాలని ప్రభుత్వ నిబంధన ఉంది. అయితే ఒక్క రోజు కూడా క్లాసు చెప్పడం లేదని తెలిసింది. అయినా కూడా హెచ్ఎం లో ఎలాంటి మార్పు రాలేదని జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీలు బయటపడింది. ఆ తర్వాత హెచ్ఎం పర్యవేక్షణ పూర్తిగా లోపించినట్లు గుర్తించి మెమో జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విద్యార్థులతో కూడా మాట్లాడారు. ఆ తర్వాత బి. యాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ2 రామాంజనేయులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏపీఓ మంజునాథ్ పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన గుంతకల్లు డీఎస్పీ

**అనంతపురం క్రైమ్ అక్టోబర్ 3 ప్రభాతవార్త**



ఎస్పీకి పూల మొక్కను అందిస్తున్న డీఎస్పీ

గుంతకల్లు నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వి.శ్రీనివాస రావు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని ఆయన ఛేంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎస్పీ గారికి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే బదిలీపై వచ్చిన ఆయన గుంతకల్లు డీఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంత రం జిల్లా ఎస్పీని కలిశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, డివిజన్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిఘా తీవ్రతరం చేయాలని ఎస్పీ డీఎస్పీని ఆదేశించారు.

## ప్రయాణికుడిని కాపాడిన కానిస్టేబుల్ ను సన్మానించిన ఎస్పీ



కానిస్టేబుల్ సురేంద్రను సన్మానం చేస్తున్న ఎస్పీ

**అనంతపురం క్రైమ్ అక్టోబర్ 3 ప్రభాతవార్త**

కదులుతున్న రైలుఎక్కబోయి ప్రమాదవశాత్తువేలాడుతున్న ఒక ప్రయాణికుడి ప్రాణాలను తన ప్రాణాలను పణంగా పెట్టి కాపాడిన అనంతపురం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ సి.సురేంద్ర ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ శనివారం అభినందించి సన్మానించారు. గత నెల 29న ఉదయం సుమారు 9.00గంటల సమయంలో, తిరుపతి జిల్లా వెంకటగిరి బందోబస్తు విధులకు వెళ్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రామాంజుల రెడ్డిని రైలు ఎక్కించేందుకు కానిస్టేబుల్ సురేంద్ర మరియు హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ అనంతపురం రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. ఎస్ఐని రైలు ఎక్కించిన అనంతరం ప్లాట్‌ఫామ్ నంబర్ 04పై నడుచుకుంటూ వస్తుండగా, భైరవ నగర్‌కు చెందిన రవికుమార్ (49) అనే ప్రయాణికుడు కదులుతున్న రైలును ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పిడికిలి జారి, ఒక చేతితో హ్యాండిల్ పట్టుకుని ప్రమాదకరంగా వేలాడుతూ పోతుండటాన్ని కానిస్టేబుల్‌సురేంద్ర గమనించారు. సమయస్ఫూర్తితో స్పందించిన సురేంద్ర, వెంటనే పరిగెత్తుకెళ్లి "హ్యాండిల్ వదిలేయ్" అని బిగ్గరగాచెబుతూ రవికుమార్ షర్ట్‌కాలర్‌ను గట్టిగాపట్టుకుని ప్లాట్‌ఫామ్ పైకి లాగేశారు. దీంతో ఒక పెద్ద ప్రమాదం తప్పి, రవికుమార్ సురక్షితంగా బయటపడ్డారు. చావుఅంచులదాకావెళ్లి ప్రాణాలతో బయటపడిన రవికుమార్ కంటతడి పెడుతూ "నువ్వే నా పాలిట దేవుడివి" అని కానిస్టేబుల్ పాదాలకు నమస్కరించారు. సురేంద్ర ప్రదర్శించిన సాహసాన్ని అక్కడ ఉన్న ప్రయాణికులు, రైల్వే సిబ్బంది హర్షధ్వానాలతో అభినందించారు. కానిస్టేబుల్ సురేంద్ర ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తి గురించి తెలుసుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆయనను జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు. పోలీసుల ప్రాథమిక విధి ప్రజల ప్రాణాలను రక్షించడమేనని, సురేంద్ర చూపిన చొరవ పోలీసు శాఖకే గర్వకారణమని ఎస్పీ కొనియాడారు. అనంతరం జిల్లా పోలీస్ యంత్రాంగం తరఫున కానిస్టేబుల్‌ను ఎస్పీ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్ , ఆర్ ఐ పవన్ కుమార్ , ట్రాఫిక్ ఎస్ ఐ రాంభూపాల్ , పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , సూర్యకుమార్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన విద్యార్థులు



బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైన క్రీడా కారిణిలు

**అనంతపురం సిటీ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు క్రీడా పోటీలలో విద్యార్థులు సత్తా చాటారు. ఆర్డిటి స్టేడియంలో సాఫ్ట్ బాల్, ఫుట్‌బాల్, క్రికెట్ పోటీలను నిర్వహించగా ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, టెన్నిస్ పోటీలను నిర్వహించారు. ఆయా పోటీలలో సత్తా చాటిన క్రీడా కారిణిలు జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ కార్యదర్శులు సత్యనారాయణ,రాధ, రమేష్ సంధ్యలతోపాటు పిఈటి సంఘం నాయకులు నాగరాజు, పలువురు పిఈటిలు పాల్గొన్నారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి



మృతి చెందిన మహబూబ్‌బాష

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని నందలపాడులోని కుమ్మరవీధిలో పాడుబడిన ఒక ఇంటి బాత్ రూమ్‌లో శ్రీనివాసపురానికి చెందిన షేక్ మహబూబ్‌బాష (38) అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. మహబూబ్‌బాషాకు భార్యతో పాటు ముగ్గురు అమ్మాయి లు సంతానం ఉన్నారు. మహబూ బాషా కుమ్మరి వీధికి చెందిన ఈడిగ అశ్విని అనే మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉండేవాడు. మహబూబ్‌బాషా, అశ్విని ఇద్దరు శారీరంగా కలుసుకున్న తర్వాత ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడని అశ్విని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. మృతదేహాన్ని తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అశ్విని హత్య చేసి ఉంటుందని మృతుని భార్య బంధువులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**CHANGE OF NAME**

I, B DHANANJANEYA S/o B VENKATA RAMUDU,R/o D.No. 16-1062 R/S Road, Nandalapadu,Tadipatri. Qualification: M.B.A., shall henceforth be known as **GAJJALA DHANANJANEYA** S/o GAJJALA VENKATA RAMUDU and GAJJALA NAGALAKSHMAMMA due to Parental mistake (As per Gazaette dated 05/08/2026).

**CHANGE OF NAME**

I, **Vankata Subbaiah Payyavulu** S/o Payyavula Ramanna,R/o D.No:1-177, Singavaram, Yallanur,Anantapur Dist-515465, Andhra Pradesh. Changed my Name from **Vankata Subbaiah Payyavulu** (Old Name) to **Venkata Subbaiah Payyavulu** S/o Payyavula Ramanna.Henceforth I will be known as **Venkata Subbaiah Payyavulu** S/o Payyavula Ramanna (New name).

**ప్రకటన** తేది: 03.10.2026

**శ్రీ కోన రంగనాథ స్వామి దేవాలయము**

ఆలూరు గ్రామము తాడిపత్రి మండలము, అనంతపురము జిల్లా

దేవాలయము నందు విద్యుత్ సమస్యను అధిగమించుటకు 6 KV సామర్థ్యము గలిగిన ఇన్వర్టర్లు సరఫరా చేయుట, దేవస్థానమునకు చెందిన విశ్రాంతి గదులలో గల బాత్ రూమ్స్ నందు కొళాయిపైపు లైన్లు వేయుట, విశ్రాంతి గదుల యందు తుప్పు పట్టిన వాకిళ్ళు, కిటికీలు తొలగించి క్రొత్తవి అమర్చుట మరియు దేవాలయము నందు నిఘా కెమరాలు ఏర్పాటు చేయుట పనులకు ఆసక్తి కలవారి నుండి కొటేషన్లు కోరడమైనది. కావున పై పనులు చేయుటకు ఆసక్తి కలవారు తమ యొక్క కొటేషన్లను ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 10 రోజుల లోపల దేవస్థానము నందు సమర్పించగలరు.

ఇట్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సెల్ 94933 74914

## లిఫ్టు పనిచేయక.. ప్రయాణికుల అవస్థలు..!

**మొదటిపేజీ తరువాయి...** పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పేర్కొంది.

**నిబంధనలు చెబుతున్నది ఏమిటంటే?:**

రైల్వే బోర్డు ప్రయాణికుల సౌకర్యాల నిర్వహణకు సంబంధించి స్టేషన్లలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఎల్లప్పుడూ మంచి పని స్థితిలో ఉండేలా చూడాలని పేర్కొంది. స్టేషన్ మాస్టర్/స్టేషన్ మేనేజర్ ద్వారా సమస్య సమాచారం అందిన వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టి సౌకర్యాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని మార్గదర్శకాల్లో ఉంది. అలాగే పరిశుభ్రత, హైజీన్‌ను రోజువారీ పర్యవేక్షణలో ముఖ్య అంశంగా పరిగణించాలని స్పష్టం చేసింది. లిఫ్టులు, ఎస్కలేటర్ల నిర్వహణకు సంబంధించి నిర్వహణ వ్యవస్థ, డౌన్‌టైమ్ నమోదు వంటి అంశాలపై కూడా ఇటీవల సీఏజీ రైల్వే స్టేషన్లపై చేసిన ఆడిట్‌లో ప్రస్తావనలు ఉన్నాయి. 2026లో పార్లమెంట్‌కు సమర్పించిన సీఏజీ నివేదిక ప్రయాణికుల సౌకర్యాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా పరిశీలించింది.

**పర్యవేక్షణ ఎక్కడ? :** ప్రయాణికుల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా? ఏవైనా పరికరాలు పనిచేయడం లేదా? వాటర్ ట్యాపులు, తాగునీటి ప్రాంతాల పరిశుభ్రత ఎలా ఉంది? అనే అంశాలను స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంది. అయితే అనంతపురం స్టేషన్‌లో లిఫ్టు రోజుల తరబడి పనిచేయకపోవడం, కొన్ని వాటర్ ట్యాపుల వద్ద పరిశుభ్రత లోపించడం, మరో ట్యాప్ పనిచేయకపోవడం వంటి పరిస్థితులు స్థానిక స్థాయిలో నిర్వహణ, పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**తక్షణమే చర్యలు తీసుకోవాలి**

లిఫ్టును వీలైనంత త్వరగా మరమ్మతులు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని, పనిచేయని వాటర్ ట్యాప్‌ను పునరుద్ధరించాలని, అన్ని తాగునీటి ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్టేషన్‌లోని ప్రయాణికుల సౌకర్యాలపై సమగ్ర తనిఖీ నిర్వహించి లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

**లిఫ్టు పనిచేయని మాట వాస్తవమే: అనంత రైల్వే స్టేషన్ మేనేజర్**

అనంతపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం 1లో గత నెల 28 నుండి లిఫ్టు పనిచేయడం లేదు. ప్లాట్ ఫారం 23 మధ్యలో ఒక స్టీల్ వాటర్ ట్యాప్ పనిచేయకపోవడం, ఇతర వాటర్ ట్యాప్ ల వద్ద అపరిశుభ్రత పై చర్యలు తీసుకుంటాం. ప్రయాణికులు కూడా ఎక్కడపడితే అక్కడ చెత్త, తిను బండరాలు వేయకుండా చెత్తకుండీలో వేయాలి.

